# మోసాల పిల్లి పారిపోయింది

**- నల్లబాటి రాఘవేంద్రరావు**

వాలుకుర్చీలో జారిపడ్డ సుందరకేశవులకి భార్య స్వరూపరాణి టీ తెచ్చి ఇచ్చింది. చెల్లూరు సుగర్‌ఫాక్టరీ గట్టిగా కూత పెట్టింది. దాంతో వారం క్రితం జరిగిన పాత విషయాలు సుళ్లు తిరుగుతూ గుర్తొచ్చాయి. ఇద్దరూ నవ్వు ఆపుకోలేక ఇంకా నవ్వుతూనే ఉన్నారు.

***

అప్పుడే బస్ దిగాడు సుందరకేశవులు... సతీ 'స్వరూపరాణి'...ప్లస్ లగేజీ సమేతంగా.

"ఎవరయ్యా మీరు?"

"నా పేరు సుందరకేశవులు. ఈ ఊర్లో సుబ్బారావుగారని జంజం వెంకన్న హోటల్ పక్కన ఉండేవారుగా. శ్రీరామచంద్రుడులా పొడవాటి బొట్టుతో, రాయవరం మునసబుగారిలా తెల్లనిపంచె, పొడుగు చేతుల చొక్కా వేసుకొని నిండుగా ఉండేవారు, రామచంద్రపురం వెళ్లిపోయారు 15 ఏళ్ల క్రితం. వాళ్లబ్బాయిని నేను."

"మీరా బాబు. మా సుబ్బారావుగారి కొడుకా మీరు. చిన్నప్పుడు వీధిలో నిక్కరు కూడా లేకుండా తిరిగే సుందరం బాబా మీరు.. ఎంత పొడుగయ్యారు" ఆశ్చర్యంగా అన్నాడు పోతురాజు.

"ఉష్ అదిసరే. ప్రక్కన మా ఆవిడుందిగా. ఆ 'నిక్కరు' ఆ 'పొడుగుల గొడవ' ఇప్పుడెందుకు? ఈ ఊర్లో బ్యాంకులో నాకు ఉద్యోగం. రేపే జాయినవ్వాలి. బ్యాంకు వాళ్లు క్వార్టర్స్ లేవన్నారు. అర్జంటుగా అద్దె ఇల్లు కావాలి"

"ఎక్కడో ఎందుకండీ. కచేరి సావడి ప్రక్కగా నామాల వారి ఇంటిని చేర్చి నా ఇల్లే మరొకటి ఖాళీగా ఉంది. సెపరేటు పోర్షను. అద్దీ ఇంతని డిమాండు లేదు. తర్వాత చూసుకుందాం. ముందు ఇంట్లో దిగిపోండి. 'పోతురాజు' అంటారు నన్ను. నా మంచితనం ఈ ఊర్లో 'ఆంబోతు' నడిగినా చెప్పుద్ది"

సుందరకేశవులు, స్వరూపరాణిలు ఆనందంగా ఇల్లు శుభ్రం చేసుకొని పాలు పొంగించుకున్నారు. సామాన్లన్నీ సర్దుకొని వంట చేసుకొని భోజనాలయ్యాక అప్పుడే కనెక్షన్ పెట్టగా టీవీలో కార్యక్రమం చూసి రాత్రికి డబుల్‌కాట్‌పై పడుకున్నారు.

వాతావరణం చల్లగా ఉంది. గాలి ఎక్కువగా వీస్తుంది. ఉదయాన్నుండి కష్టం ఎక్కువగా పడ్డ మీదట నెమ్మదిగా నిద్రపట్టసాగింది ఇద్దరికీ.

రాత్రి 12 గంటల సమయం... 'ధభేల్...ధభేల్...ధడేల్..ధడేల్...'

భయంకరంగా శబ్దం రావటంతో ఇద్దరూ ఉలిక్కిపడి లేచి గట్టిగా పట్టేసుకున్నారు.

"కలా.. నిజమా...?"

మళ్లీ అదే శబ్దం.. 'ధభేల్...ధభేల్... దడేల్...ధడేల్...'

ఆ శబ్దం ఇంటిపై నుండి వస్తున్నట్టు గ్రహించారు. "డాబా ఇల్లయితే ఈ శబ్దం.. ఈ భయం లేకపోను. రేకుల మిద్దె. రెండు రైళ్లు గుద్దుకున్నట్టు ఆ సౌండు. అసలు పైన ఏం జరుగుతుందో... ఏ దొంగైనా రేకుమీదకు దిగి రేకులను కోసేసి లోపలకి దూకేయవచ్చుగా. నా ఖర్మ.. ఇక్కడకు తెచ్చిపెట్టారు" స్వరూపరాణి స్వరం కుంచించుకుపోయినట్లుగా అంది.

"ఇంతకీ దొంగోడేనంటావా..స్వరూ..."

"పల్లెటూర్లో దొంగతనాలు ఎక్కువగా..." ఆమె మాటలు పూర్తవ్వకుండా 12 గంటలు రోజూ కన్నా గట్టిగా కొట్టింది గోడ గడియారం. ఇద్దరూ ఉలిక్కిపడ్డారు మళ్లీ.

"ఎందుకైనా మంచిది నీ చెవిదుద్దులు.. గొలుసు, నెక్లెసు, హారం, ఉంగరాలు దాచేద్దామా?"

"ఇవిగో..."

"మిక్సీలోపల, బీరువా లోపల, పరుపు క్రింద, తలగడలో, గడియారంలోపల.. ఎక్కడ పెట్టినా దొంగలు వాటితోపాటు మన బంగారం ఎత్తుకుపోయే అవకాశం ఉంది... ఇప్పుడెలా...?"

"నాదో ఐడియాఅండీ. ఆ పెద్ద రబ్బరు బొమ్మకు ఈ వస్తువులన్నీ అలంకరించేద్దాం. రోల్డుగోల్డు అనుకొని దొంగలు ముట్టుకోరు"

"దాన్ని కూడా వాళ్లెత్తుకుపోతుంటే.."

"అది నిజం. బంగారపు వస్తువులే... ఎత్తుకెళ్లకండి... అని కోరదాం"

"సరే ఆలోచిస్తే నీది కొంచెం మంచి ఐడియాయే అనిపిస్తుంది. అందులోను పల్లెటూరు దొంగలు అమాయకంగా ఉంటారట..."

"నిజమేనండోయ్. గేదెల్లంకలో మా పిన్నిగారింట్లో దొంగ పడినపుడు '100 తులాల బంగారం కావాలంటే పట్టుకెళ్లు, నా సూత్రాలు మాత్రం తీసుకోవద్దు' అని కోరిందట. దాంతో ఆ దొంగ సూత్రాలు ఇవ్వనంటుంది అంటే ఆ సూత్రాల్లో ఏదో స్పెషాల్టీ ఉండి ఉంటుంది అన్న ఉద్దేశ్యంతో ఒక తులం సూత్రాలు లాక్కొని, ఈ 100 తులాల బంగారం వదిలేసి చక్కా పోయాడట..."

"స్వరూ, కథలు చెప్పుకునే సమయమా ఇది. కాస్సేపు నిశ్శబ్దంగా ఉండు. ఏం జరుగుతుందో చూద్దాం"

...చాలాసేపు..'నిశ్శబ్దం' రాజ్యం ఏలడానికి కూడా భయపడినంత నిశ్శబ్దంగా వాతావరణం మారిపోయింది.

సడెన్‌గా మళ్లీ అదే సౌండులు 'ధన్ ధన్...ధభేల్...ధభేల్...ధడేల్... ధడేల్...'

"ఆలోచిస్తే...దొంగలైతే 'కామ్'గా పనిచక్కపెట్టుకు వెళ్లిపోతారు. వీళ్లు దొంగలు కారని నా అభిప్రాయం"

"వంకాయల్లో రకాలున్నట్లే.. దొంగల్లో కూడా బోల్డు రకాలుంటారు. నాకు తెలియదనుకుంటున్నారా?"

"బైటకెళ్లి ఇంటిమీద ఎవరైనా ఉన్నారేమో చూద్దామా..."

"ఊరుకాని ఊరు.. దొంగ కత్తితో పొడిచేస్తే...మనం కేకలు పెట్టినా ఎవరూ రారు.."

"అందుకనే దొంగ లోపలకొచ్చినా కనబడకుండా మనిద్దరం మంచం కింద ఇలా నోరెత్తకుండా కూర్చుంటే సరి"

అలా మంచం కింద బిక్కుబిక్కుమంటూ కూర్చున్న ఆ ఇద్దరికీ ఎప్పుడు ఎలా తెల్లవారిందో

తెలియదు. రాత్రి వేసినంత హోరుగాలి ఇప్పుడు లేదు. వాతావరణం కొంచెం అనుకూలంగా మారింది.

ఏ గంటలకు పోతురాజు పాలు తెచ్చి పిలిచేవరకు వాళ్లు ఈ ప్రపంచంలోకి రాలేదు. అతను రాగానే ఆతృతగా రాత్రి విషయం చెప్పారు ఆ ఇద్దరూ. పోతురాజు ఇంటిమీద పెంకులు ఎగిరి నేలమీద పడేలా నవ్వుకున్నాడు.

"అమాయకులు ఇలా అయితే ఎలా బ్రతుకుతారు ఈ పల్లెటూర్లో. మా ఊర్లో పోలేరమ్మ సంబరంలో గుండాటలో డబ్బున్నవాళ్లు డబ్బులు పోగొట్టుకొని మీలాగే ముఖాలు పెడతారు. ఇలాగయితే ప్రతివాళ్లు మిమ్మల్ని మోసం చేయడానికే ప్రయత్నిస్తారు. ఆ శబ్దాలు.. దొంగాకాదు.. దెయ్యం కాదు. ఇక్కడ మిద్దెలమీద ఎలుకలు ఎక్కువగా ఉంటాయి!

ఆ ఎలుకలను తినడానికి పిల్లి మిద్దెమీద రాత్రంతా వేటాడి ఉంటుంది. ప్రతి ఇంట్లో జరిగే భాగవతమే ఇది. మట్టిమిద్దె అయినా, సిమెంటు రూఫ్ అయినా సౌండు రాధు. మీరున్నది రేకుల ఫిటింగు మిద్దె కనుక శబ్దాలు ఎక్కువగా వినబడ్డాయి. ఆ మాయదారి పిల్లి ఎలుకలతో డిస్కో డాన్సు కట్టిందన్నమాట!"

"అదన్నమాట అసలు విషయం. పోతురాజూ అక్కడికీ మా స్వరూపరాణికి చెప్పాను. తను భయపడటం కాకుండా నన్ను భయపెట్టేసిందంటే నమ్ము"

"సరేకాని పోతురాజూ ఆ పిల్లిని వదుల్చుకోవటం ఎలా?"

"కుదరదమ్మా.. దాంతోపాటు మీరూ కాపురం చేయవలసిందే. వీలు చూసుకొని చెక్క సరంబీ చేయిస్తాను. అయినా మిద్దెలకు ఇలాంటి పిల్లులకు కనెక్షన్ తప్పించలేము. తరిమేసినా పుట్టిల్లుకి వచ్చినట్టు మళ్లీ వచ్చేస్తుంది. అయినా మీకు మనిషిలా తోడుగా ఉంటుందది. మా పల్లెటూర్లో అవే మాకు పెద్ద దిక్కులు"

"కోటి కష్టాలకు అనంతకోటి మార్గాలుంటాయి కదా.. ఏదో ఉపాయం నువ్వే చెప్పాలి పోతురాజూ. డబ్బు ఎంత ఖర్చయినా ఫర్వాలేదు. ఆ పిల్లిని వదుల్చుకునే మార్గం చెప్పు" ఆతృతగా అడిగాడు సుందరకేశవులు.

"అవును... డబ్బు ఎంత ఖర్చయినా ఫర్వాలేదు" మరీ ఆతృతగా చెప్పింది స్వరూపరాణి.


"ఫర్వాలేదు కదా అయితే మార్గం ఉంది. ఈ ఊర్లోనే శ్రీనగరం -సూర్యారావుపేట సెంటర్‌లో సుగర్ ఫాక్టరీ వారి బస్ షెల్టర్ దగ్గర.. జామిచెట్టు కింద మకాం ఉండే పెంటయ్యని తీసుకొస్తాను"

"ఎవరతను?"

"ఎవరంటారేంటి...? పిల్లుల స్పెషలిస్ట్!"

"పోతురాజూ ఎలాగైనా పిల్లి పీడ ఈ రోజే వదలగొట్టాలి నువ్వు. ఆ





## విజయసారథి

ప్రతి మగవాడి విజయం వెనుక ఒక స్త్రీ మూర్తి ఉన్నట్టుగానే ప్రతి తనయుడి విజయం వెనుక తండ్రి పాత్ర చాలా ఉంటుంది. ఇది అందరికీ తెలిసిందే. 'అభి కెరీర్ విషయంలో నేను చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాను. ప్రతి ఫిల్మ్‌లో అతని పెర్‌ఫార్మెన్స్ చాలా బాగుంటోంది. అయితే ఇప్పటివరకూ చెప్పుకోదగిన సక్సెస్‌లు అభిషేక్ అకౌంట్‌లో నమోదు కాకపోయినా భవిష్యత్తులో అతని సినిమా జీవితం బాగానే ఉంటుంది' అంటున్నారు బిగ్ బి అమితాబ్. ఆత్మవిశ్వాసంతో ముందుకి సాగుతున్న అభి భవిష్యత్తులో మరిన్ని సక్సెస్‌లతో అందరిదృష్టిలో పడతాడని అంటున్నాడు అమితాబ్. కొడుకు గురించి అలాంటి కలలు కనడం సహజమే కదా.

భయంకర శబ్దాలమధ్య నేను కాపురం చేయలేను బాబూ...''

"అసలు మీ గురించే కదమ్మా ఇప్పుడు డబ్బు ఖర్చుపెట్టేది. అదిగో.. మాటల్లోనే వీధిలోంచి వెళ్లిపోతున్నాడు... పెంటయ్యా'' అంటూ పోతురాజు బైటకెళ్లి చాలాసేపు ఏదో మాట్లాడి లోపలకు తీసుకొచ్చాడు పెంటయ్యని.

పెంటయ్య.. తన దగ్గరున్న గోతాం లోంచి పిల్లిని పట్టే చిక్కం, మూతిబిగింపు కుట్టుడు సంచి తీసుకొని...వాళ్లకు చూపించి "పిల్లిని లటుక్కున అట్టుకొని, లగెత్తుకెళ్లిపోతాను... ఐదు దుడ్డులవుద్ది అయ్యగోరూ...'' అన్నాడు వినయంగా.

"పెంటయ్యా వీళ్లు టౌను మనుషులు. ఐదు దుడ్డులంటే ఐదువందల రూపాయలని వీళ్లకి తెలుసుకానీ, బేరం, గీరం తెలియదు. 450 రూపాయలకి ఖాయం చేసుకో బేరం. తర్వాత మరో 100 ఇవ్వండి అంటే మాట దక్కదు... ఏంటంటారు సుందర కేశవులుగారూ'' అడిగాడు పోతురాజు.

"పోతురాజూ నీ ఇష్టం... నిన్ను కష్టపెట్టడం నాకిష్టం లేదు''

"ఏమండీ పిల్లి కోసం ఇంత డబ్బా...ఏ ఐదు రూపాయలో అడుగుతాడనుకున్నాను. ఇవ్వొద్దు. మనం మరో ఇంట్లోకి మారిపోదాం''

"కుదరదమ్మా. పల్లెటూర్లో అంతా కట్టడి. ఐకమత్యం ఇక్కడ రాజ్యమేలుతుంటుంది. ఆ నన్నడక్కుండా మీకెవరూ ఇల్లు ఇవ్వరు. ఊరికి తగ్గట్టుగానే మీరూ నడుచుకోవాలి. నిజంగా రేపు మీకేమైనా కష్టం వచ్చిందనుకోండి ఊరంతా ప్రాణం ఇచ్చేస్తాం. అద్దదన్నమాట. మీరుండండి. తెల్లారేసరికి మీ సమస్య క్లియర్. పెంటయ్యా నీ పని కానియ్. పైకెక్కి పిల్లిని మూటలో బంధించి పట్టుకుపో.

ఇదిగో పిల్లిని మాత్రం మాకు చూపించకు. పగబట్టి, మనుషులను గుర్తుపెట్టుకొని మళ్లీ వచ్చేయగలదు. అర్థమైందా ఊరవతల పసలపూడిలాకుల దగ్గర వదిలేయాలి. మనూర్లోకి రాకూడదు''

"అలా కుదరదు. ఆ పిల్లిని మాకు చూపించి పట్టుకుపోవాలి. ఊరవతల వదులుతారో, చంపుకుంటారో మీ ఇష్టం'' ఖచ్చితంగా ఆర్డరేసింది స్వరూపరాణి.

"స్వరూపరాణమ్మా, మీ ఆయన అమాయకుడు. నువ్వు కొంచెం గడుసుదానివి. తప్పులేదు. డబ్బు ఖర్చు పెట్టేవాళ్లు ఆ మాత్రం రూలుగా మాట్లాడటంలో అసలు తప్పు లేదు. ధర్మం ప్రకారం మీకు పిల్లిని చూపించి ధైర్యం చెప్పి పట్టుకుపోవడం న్యాయమే. పెంటయ్యా, అమ్మగారు చెప్పినట్టు చెయ్యి''

"అన్నన్న.. నామతిమండ. ఇయ్యాల శుక్రవారం గదా. అయ్యగోరూ, లచ్చిమిదేవి పూజ నాడు పిల్లిని ముట్టను. నిజం అయ్యగారూ, మరసిపోనాను.. రేపొత్తాను''

"సర్లేరా, నీ రూల్సు నీవి. వెళ్లేటప్పుడు పిల్లి ఏ రంగుదో చూసుకొని మరీ పో..''

పెంటయ్య దూలాలు పట్టుకు ఎగిరి పైకెక్కి... కిందకు దిగాడు. "అదిగదిగదిగో...ఆ ఈశాన్నం మూల పెద్ద గుడ్డులతో పీకెత్తానన్నట్టు సూత్తుందండయ్యగోరూ... తెల్లపిల్లి''అంటూ వెళ్లిపోయాడు.

"పెంటయ్యా తెల్ల పిల్లన్నమాట. విషయం అర్థమైందా. రేపు తెల్లపిల్లినే దింపాలి నువ్వు. నల్లపిల్లిని దింపావనుకో గొడవలైపోతాయి. స్వరూపరాణమ్మా...పిల్లిభరతం రేపు పడదాం..'' పెంటయ్యకూ, స్వరూపరాణికి చెప్తూ తనూ వెళ్లిపోయాడు పోతురాజు.

ఆ రాత్రంతా అవే శబ్దాలు 'పిల్లే కదా' అన్న ధైర్యం రావడంతో సుందరకేశవులు, స్వరూపరాణి దాన్ని పట్టించుకోకుండా పడుకున్నారు. అయినా పైనుండి వచ్చే భయంకర శబ్దాలు భరించలేకపోయారు.

అర్థరాత్రి కిటికీ తలుపులు తెరచి చూశారు... పల్లెప్రాంతం మూలాన చల్లగాలి విపరీతంగా వీస్తుంది. సుందరకేశవులు తలుపులు వేసి పడుకున్నాడు.

మర్నాడు పెంటయ్య వచ్చేశాడు. అందరూ కలసి పెంటయ్యకు ధైర్యం చెప్పారు. పెంటయ్య నవ్వుకుంటూ సరదాగా పైకి ఎక్కి తనూ రకరకాల 'సౌండులు' చేసి కాస్సేపటికి కిందకు దిగాడు.

"పెంటయ్యా.. ఏదిరా పిల్లి?'' ఆతృతతో అడిగాడు పోతురాజు.


"పాలమీగడలా తలతలా మెరిసిపోతుందయ్యగోరూ... ఇదిగో పిల్లి'' అంటూ మూతి బిగింపుకుట్టుడు సంచిలోంచి పీక పట్టుకొని పిల్లిని పైకి లాగి అందరికీ చూపించాడు పెంటయ్య.

"హమ్మయ్య'' సుందరకేశవులు, స్వరూపరాణి పూర్తిగా ఊపిరి పీల్చుకున్నారు. నాలుగొందల ఏభై ఖర్చుతో ఆ రాత్రి ఆదమరచి పడుకున్న వాళ్లు మళ్లీ తుళ్లిపడి లేచారు.

షరా మామూలే... అవే శబ్దాలు...!!!

తెల్లవారాక పెంటయ్య, పోతురాజులు మళ్లీ వచ్చారు.

సుందరకేశవుల కబురుతో విషయం తెలుస



కున్న పెంటయ్యా.. గబగబా పైకెక్కాడు. కాస్సేపటికి కిందకు దిగాడు.

"అయ్యగోరూ, ఆడపిల్లిని పట్టుకున్న కసితో 'మగపిల్లి' వచ్చేసిందండయ్యగోరూ. ఈ సీకట్లో కూడా దాని నలుపు సూత్తే గుండె దడట్టుకుందయ్యగోరూ.. పీకేత్తాను రారా అన్నట్టు.. తస్సాదియ్యా పెద్దపులిలా బుర్రకాయ ఊపేత్తుంది" భయపడిపోతూ చెప్పాడు పెంటయ్య.

పోతురాజు కంగారుపడ్డాడు.

స్వరూపరాణి హడలిపోయింది.

"ఈ పగలు పల్లెటూర్లో... మామూలే. 'మనుషులు అమాయకంగా ఉన్నా సరిహద్దుల తగాదాలు వాళ్లలో రాక్షసుడిని బైటకు లాగుతాయి. మనసులు ప్రశాంతంగా ఉన్నా పగలతో రగిలిపోతుంటారు" అని మా తాతయ్య కతలుగా చెప్పేవాడని.. మా నాన్న మాకు చెప్పేవాడు. మీరందరూ కంగారు పడకండి. కర్తవ్యం ఆలోచించండి" తనో ధైర్య వంతుడిలా అందరికీ ధైర్యం చెప్పాడు సుందరకేశవులు.

"అవల్‌రైట్ సుందరకేశవులుగారూ, సాయంత్రం మన పెంటయ్య మళ్లీ వచ్చి మన సరంజామాతో పోరాడి నల్లపిల్లిని పట్టుకుని లటుక్కున వచ్చేస్తాడు. ఏరా పెంటయ్యా, నువ్వే దిక్కురా మాకు. దాన్నెలాగైనా పట్టెయ్యాలి. మళ్లీ ఖర్చవుతుందంటావా?"

"ఇదేదో మరీ బాగుందండయ్యగోరూ. ఒక్కమారు పెళ్లయితే పెళ్ళాన్ని ఎన్ని మార్లయినా అట్టుకోవచ్చు. పిల్లి ఇసయంలో అలా కుదరదండి. ఒక్కతూరు డబ్బులిత్తే లగెత్తుకెళ్లి ఎన్ని పిల్లిలనైనా అట్టేసుకుంతారేటి? నానెల్లిపోతాను. మీరూమీరూ పడండి. ఇప్పుడు ఆ నల్లపిల్లి కసితో ఉంది. పైకెక్కేసరికి నా కల్లు పీకేసిందనుకోండి. జవాబు ఎవరూ అంటే? ఎయ్యి రూపాయలవుద్ది పైసా తగ్గదు" ఖచ్చితంగా అంటూ పెంటయ్య వెళ్లిపోబోయాడు.

సుందరకేశవులు అతడిని ఆపాడు "పెంటయ్యా ఆగాగు" అంటూ లాక్కొచ్చి కూర్చోపెట్టాడు.

"పెంటయ్యా న్యాయం, ధర్మం మాకూ తెలుసు. మేం చదువురానోళ్లం కాదు. ఏ పిల్లికి ఆ పిల్లికే బేరం.. సుందరకేశవులు అలా అనటంతో తలబాదుకుంది స్వరూపరాణి.

"సరే పెంటయ్యా ఓ 950 రూపాయలు ఏసుకో. తర్వాత ఇంకో వందిమ్మంటే మాట దక్కదు. ఏంటంటారు. సుందరకేశవులుగరా..." అతని వైపు చూస్తూ అన్నాడు సుందరకేశవులు బేరం ఖాయం చేస్తూ.

"పోతురాజూ, నీ ఇష్టం... నిన్ను కష్టపెట్టడం నాకిష్టం లేదు. నువ్వే అతీగతీ మాకు ఈ పల్లెటూర్లో"

"బేరం ఖాయం అమ్మగోరూ. సందకాడే లగెత్తుకొచ్చేత్తాను. పైకెక్కి నల్లపిల్లిని గబుక్కున అట్టుకొని కిందకు దిగి మీకు సూపించి మరీ అట్టుకుపోతాం.."

స్వరూపరాణి మాట్లాడలేదు. అన్యాయం జరిగిపోతున్నట్టు, భర్త అమాయకంగా చక్రంలో ఇరుక్కుపోతున్నట్టు చూసింది సుందరకేశవులు వైపు. సాయంత్రం అయ్యింది.

అందరూ వచ్చారు. పెంటయ్యా పైకి ఎక్కడానికి ప్రయత్నిస్తుండగా పిల్లి అరుస్తున్న శబ్దం అయ్యింది అతని దగ్గర!... అదిరిపడింది స్వరూపరాణి.

"పెంటయ్యా.. ఆ పిల్లి అరుపేంటి? నువ్వింకా పిల్లిని పట్టుకోలేదు కదా"

"నానే అరుస్తున్నానమ్మగోరూ..."

"కాదు... నిజంగా పిల్లి అరచినట్లే ఉందే"

"స్వరూ, కాస్సేపు నువ్వు డిస్టర్బు చేయకు. అర్థం చేసుకోవాలి. వాళ్లు పిల్లులతో తిరిగితిరిగి వాట్లలా అరవటం నేర్చేసుకుంటారు. అరె...కాస్తంత కూడా నీకేమీ తెలియకపోతే ఎలా?" విసుక్కున్నాడు సుందరకేశవులు.

"నమ్మండి, నాకేదో అనుమానంగా ఉంది... ఈ పోతురాజు, పెంటయ్యల విషయం"

"నిమిషం నిమిషం ఇలా అనుమానపడితే బ్రతకలేం. పెంటయ్యా నీ పని కానియ్యి" అని శాసించాడు సుందరకేశవులు. పెంటయ్య స్వరూపరాణిని అదోలా చూసి పైకెక్కాడు.

"భౌ...భౌ...భౌ..."

"అదేంటండీ పెంటయ్య కుక్కలా అరుస్తున్నాడు. వెళ్లింది పిల్లిని పట్టడానికి కదా"

"కుక్క వచ్చిందన్న భయంతో పారిపోవడానికి బైటకొస్తుందన్న మాట పిల్లి. చటుక్కున పట్టేసుకుంటాడు మన పెంటయ్యా.. కదూ పోతురాజూ"

"కరెష్టు...కరెష్టు..."

"రా...రా...ఎక్కడున్నావ్...ఏడున్నావ్...హుస్కో..హుస్కో...రారవ్మని...రారమ్మని...నాముద్దుల పిల్లమ్మా" అంటూ పాట పాడి వేటాడి పిల్లితో సహా క్రిందకు దిగి... దాని పీక పట్టుకొని అటూ ఇటూ మూడసార్లు ఊపి, అందరికీ నల్ల పిల్లిని చూపించి 950 రూపాయలు గుంజుకొని వెళ్లిపోయాడు పెంటయ్య.

ఈల ఊదు


## మహాకాళి క్లారాహేరిస్

క్లారాహేరిస్ అనే ఆమె ఏదో పని వుండి హోస్టెన్ హోటల్‌కి వెళ్లింది. ఆ హోటల్లోనే ఆమెకు గతంలో పెళ్లయింది. ఆ స్మృతులంటే ఆమెకెంతో మక్కువ. ఆ ఆనందంలో ఆమె ఉండగా తన భర్త మరో స్త్రీతో ప్రేమ కలాపాలు చేస్తూ కనిపించాడు. అంతే! అగ్గి మీద గుగ్గిలమైపోయింది. ఆ పిచ్చి కోపంలో హోటల్ బయటకొస్తున్న తన భర్త మీద నుంచి తన కారుని పోనిచ్చేసింది. అంతే కాదు, ఇంకా కసి తీరక మళ్ళీ కారుని వెనక్కి తిప్పి అతని శవం మీద తన కారుని పలుమార్లు పోనిచ్చి పచ్చడి చేసేసింది.

## యముడితో పోరాడిన బిడ్డ

చైనాలో షావొవింగ్ అనే వూళ్ళో ఒక కారు ప్రమాదంలో ఒక రైతుకి పుట్టిన నెలరోజుల బిడ్డకి తల మీద బలంగా గాయం తగలడంతో ఆసుపత్రిలో చేర్చారు. హెమరేజ్ వల్ల ఆ బిడ్డ చనిపోయిందని డాక్టర్లు నిర్ధారించారు. మర్నాడు తీసుకువెళతామని ఆ రైతు అనడంతో ఆ బిడ్డ శవాన్ని హాస్పిటల్ మార్చురీలో భద్రం చేసారు. ఇక మరునాడు ప్రొద్దున శవాన్ని బయటకి తీసుకువద్దామని ఆసుపత్రి ఉద్యోగి వెళ్లిచూస్తే ఇంకేముంది? ఆ బిడ్డ నిశ్శబ్దమైన మార్చురీ గోడలు అదిరిపోయేలా గుక్కపెట్టి ఏడుస్తోంది. ఆ వింతకి డాక్టర్లు పరుగెత్తుకునివచ్చి ఆ బిడ్డనెత్తుకున్నారు. ఇప్పుడా బిడ్డ ఆసుపత్రిలో కోలుకుంటోంది. గట్టి పిండం... యముడితో పోరాడి తిరిగి వచ్చినట్టుంది.

–టి.ఆర్.ఆర్




## కప్పల అదృష్టం

బెర్లిన్ నగరంలో కప్పలు ఎంతో అదృష్టం చేసుకుని పుట్టినట్టున్నాయి. ప్రజోపకార్యాలకి ప్రభుత్వానికి నిరకాదాయం సరిపోక ఇటీవల ప్రజలు వాడుకునే స్విమ్మింగ్‌పూల్స్, కె.జి స్కూల్స్ చాలావరకు మూసేసారుట. ఎందుకని? సిటీ ప్రభుత్వం 46 బిలియన్ల యూరోల అప్పులో మునిగిపోయిందని. అయితే 4.3 లక్షల యూరోలు ఖర్చు పెట్టి కప్పల క్షేమం కోసం ఓ పెద్ద ప్రాజెక్టుని చేపట్టిందిట. కార్లు బిజీగా వెళ్ళే రోడ్ల మీదకి గెంతుతూ వెళ్లి కప్పలు ప్రాణాలు పోగొట్టుకోకూడదని సిటీలేక్‌లోకి అవి సురక్షితంగా చేరడానికి ప్రతి రోడ్డు క్రింద నుంచి ఓ చక్కటి టన్నెల్‌ని తయారు చేస్తున్నారు.

## కమ్యూనిస్టు చైనాలో...

చైనా యూనికామ్ అనే కంపెనీలో యాన్ లియాంగ్ అనే అతను చేస్తున్నాడు. హఠాత్తుగా అతని తండ్రి ప్రమాద పరిస్థితుల్లో వుంటే ఆఫీసు బండిలో హాస్పిటల్‌కు తీసుకువెళ్లడానికి తన మేనేజర్ బెన్ అనుమతి అభ్యర్థించాడు. అతను తిరస్కరించడంతో లియాంగ్ తన తండ్రిని ఆసుపత్రికి తీసుకెళ్లడంలో ఆలస్యమవడంతో ఆయన చనిపోయాడు. కొన్నాళ్ల తరువాత బెన్‌కి పోస్టులో ఒక పార్శిల్ వచ్చింది. అది తెరిచిన మరుక్షణం అందులోని బాంబు ప్రేలి అతను బుగ్గయిపోయాడు. బెన్‌ని చంపడానికి లియాంగ్ చేసిన పనే అది అని పోలీసులు అతన్ని అరెస్టుచేసారు. అతను నేరం ఒప్పుకున్నాడా లేదా అన్నది కాదిక్కడి ప్రశ్న. సాక్ష్యాధారాలతో లియాంగ్‌ని ఉరి తీసారు. కమ్యూనిస్టు చైనాలో సిద్ధాంతాలకున్న ప్రాధాన్యత మానవత్వానికి లేదని మరోసారి రుజువైంది.

**-టి.ఆర్.ఆర్**




కుంటూ.. పోతురాజు అతడిని అనుసరించాడు.

"పోతే పోయింది... దెబ్బతో పిల్లుల పీడ విరగడైంది" ఆనందంగా అన్నాడు సుందరకేశులు.

"పండక్కి పట్టుచీర కొనరు. పనికిమాలిన పిల్లుల కోసం 1400 ఖర్చు" విసుక్కుంటూ అంది స్వరూపరాణి.

మళ్లీ రాత్రయింది. వాతావరణం చల్లబడింది. బాగా గాలి వీస్తుంది.

"ధన్...ధన్...ధడేల్...ధడేల్...ధబేల్...ధబేల్..." మళ్లీ అదే శబ్దం. అదే పరిస్థితి. తెల్లారేసరికి అందరూ పోగుపడ్డారు. పెంటయ్య పైకెక్కి చూసి వచ్చి నూకరాజుకి ఏదో సైగచేసి చెప్పాడు భయపెడుతూ.

"నేననుకున్నాను ముందే. సుందరకేశులు గారూ, పిల్లుల్లో చాలా రకాలుంటాయి. తోకలేని పిల్లి, తిక్కపిల్లి, కుంటిపిల్లి, గుడ్లుపిల్లి, గండుపిల్లి, బావురుపిల్లి, మీసాలపిల్లి... ఇలా ఇలా. ఇప్పుడు పైన ఉంది మీసాల పిల్లన్న మాట? పిల్లులన్నిటికీ అదే రాజు.

ఈ మీసాలు గురించి చెప్పాలంటే మీసం లేని మహారాజుండడు. మనుషుల్లో కూడా కనీసం ఉన్న వాళ్లని చూస్తే మీసం లేని వాళ్లు కంగారుపడి తీరుతారు. ఇక వీరప్పన్. మీసాల మనుషుల పవర్ సరే సరి!

అలాంటి మీసాలున్న రాజు పిల్లే ఇప్పుడు అట్టో ముక్కో తేల్చుకోవాలని వచ్చింది. ఓస్...పిల్లే కదా అనుకోడానికి వీల్లేదు. మీసాలపిల్లి మనుషుల గుడ్లు పీకి తినేస్తుంది. అంతిష్టం దానికి. ఇలా పోయి నేడు పామర్రు మెర్ల సూర్యారావు గారింట్లో, అంతకు ముందుటేడు కర్రి కొండారెడ్డిగారింట్లో... ఇప్పుడిక్కడ.

దీన్ని పట్టడం మన పెంటయ్య వల్ల కాదు. పట్నంలో గండపెండేలు తొడిగించుకున్న గంటయ్యే దీనికి సమర్థుడు. చిత్రం అతను వంటి నిండా గంటలు కట్టుకొని పిల్లిని పట్టేస్తాడు. అద్గదీ విచిత్రం అంటే! అతను 5వేలు తీసుకుంటాడట. మరి నా ఖర్చులు వెయ్యి. ఏంటంటారు సుందరకేశవులు గారు. నన్ను కష్టపెట్టడం మీకిష్టం లేదు కదా..." అడిగాడు పోతురాజు.

ఏ ం ఖ ా ల ం చ ూ స ు క ు న ్నా ర ు సుందరకేశవులు...స్వరూపరాణిలు ఆలోచించి రేపు చెప్తామని పోతురాజుని, పెంటయ్యని పంపేశారు. ఇన్‌స్టాల్‌మెంట్ పద్ధతి కూడా ఉంటుందని చెప్తూ వెళ్లాడు పోతురాజు.

సుందరకేశవులు, స్వరూపరాణిలు ఆలోచనలో పడ్డారు. రాత్రి 10 గంటలు దాటింది. చల్లగా గాలి వీయటం ప్రారంభించింది. ఈలోగా 1000 వోల్టుల ధైర్యంతో వాళ్లిద్దరూ ఒక నిర్ణయానికి వచ్చేశారు.

స్వరూపరాణి మీసాలపిల్లిని పట్టడానికి పాత దుప్పట్లతో మూతుకుట్టుడు సంచిలాంటిది తయారుచేసింది. సుందరకేశవులు దళసరి చిక్కంగడ్డు సంపాదించాడు.

"శబ్దం చెయ్యకు. నెమ్మదిగా ఆ బల్ల ఎక్కి ... అక్కడ నుండి పైకి వెళ్లి ఒక మూలగా నక్కి ఉంటాను. నువ్వు కూడా నెమ్మదిగా పైకి వచ్చేయి. పైన ఆ మొండిగోడ, కర్రదూలాలే మనకు ఆధారం జాగ్రత్తసుమా. ఎలాగైనా ఆ మీసాలపిల్లిని పట్టేద్దాం. ఆరువేల రూపాయలు మిగులు...స్వరూ..ఎంతైనా అది 'పిల్లే' కాని...'పులి' కాదు కదా!"

"నిజమే.. నా మతిమండా..అది 'పిల్లే' కాని 'పులి' కాదుకదండీ"

అలా మాటువేసి ఉన్న వారిద్దరూ శబ్దం ఎటు వైపు వస్తుందా అని చూడసాగారు. వాళ్లచేతిలో ఉన్న పాకెట్ బేట్రీ లైటు సహాయంతో

"ఏమండీ... ఈ చేతిమీద తేలు లాంటిది పాకుతున్నట్టుగా ఉందండీ. భయమేస్తుంది.. తీసిపారేద్దామంటే రెండో చేత్తో ఈ దూలం పట్టుకున్నాను...ఎలా?"

"నా పరిస్థితీ అలానే ఉంది. తప్పదు మరి. ఆరు వేలు మిగుల్చుకోవాలంటే సాహసం చేయక తప్పదు"

కాస్సేపటికి బైట గాలి బాగా ఎక్కువైంది. సరిగ్గా అప్పుడే గది సీలింగు రేకులు కదిలి "ధబేల్..ధబేల్.. ధడేల్.. ధడేల్" అన్న శబ్దం వచ్చింది.

అదిరిపడ్డారు ఇద్దరూ. కింద పడకుండా నిలబడగలిగి చుట్టూ చూశారు. ఎక్కడా పిల్లీ కనబడలేదు. పులీ కనబడలేదు. మళ్లీ కాస్సేపటికి అదే శబ్దం! ఎలా వస్తుంది ఈ శబ్దం!... బైటగాలి ఎక్కువగా వీస్తున్నప్పుడల్లా ఆ గాలి ఇంటి పైకప్పు పెంకుల సందుల్లోంచి లోపలకొచ్చి 'సరంబీ' కోసం వేసిన రేకుల మీద 'ప్రెస్' అయి సౌండు తెప్పిస్తుంది!!!

ఆలోచించి, ఆలోచించి అసలు విషయం కనిపెట్టేశారు ఆ ఇద్దరూ. తర్వాత నవ్వుకున్నారు. ఆ ఊరంతా వినబడేలా నవ్వుకొని..ఈసారి ఆ రేకులు మళ్లీ సౌండు చేయకుండా రేకులపై బరువు పెట్టి కిందకు దిగిపోయారు.

"మరి మనకు చూపించిన పిల్లులు...?"

"అది మనల్ని మోసం చేయటం - బైట నుండే పిల్లుల్ని తీసుకొచ్చి పై నుండి దింపినట్టు నటన...!"

"నే చెప్తే విన్నారా...ఇదంతా గారడీలా

ఉందని''

"ఎవరకు చెప్పినా నమ్మలేనంత దగా...కుట్ర...సాక్ష్యం నిరూపణ చేయలేని సమస్య...నయవంచన!''

★★★

అలా వారం క్రితం జరిగిన ఆ విషయాలన్నీ తండ్రికి లెటరు ద్వారా తెలియజేసి ఆయన్నించే ఒక ఉత్తరం అందుకున్నాడు సుందరకేశవులు రెండు రోజుల క్రితం.

"బుల్లోడు...సుందరకేశవుల్ని...మీ నాన్న సుబ్బారావు దీవించి రాయునది... నువ్వు దారు ణంగా ఆ పల్లెటూర్లో మోసగింపబడ్డాను అంటూ ఏడుస్తూ రాసిన ఉత్తరం మీ నానమ్మ, మీ అమ్మ...నేను సదువుకొని పడిపడి నవ్వుకొని సొమ్మ సిల్లి పడిపోయాం అంటే నమ్ము. మీ అమ్మకు తెలి వొచ్చి మళ్లీ నవ్వాపుకోలేక ఇంకా నవ్వుకుంటూనే ఉంది. నేను మాత్రం నీకు ధైర్యం కోసం ఈ ఉత్తరం ముక్క రాశాను.

ఒరేయ్, బుల్లోడా నీ సిన్నప్పుడు మనందరి పుట్టినూరైన ఆ ఊర్లోనే మంత్రాలబాజి ఉండేవారు. ఆయన ఒకమారు ఓ సెట్టుకొమ్మ తెచ్చాడు. "సుబ్బారావుగారూ మీరు ఈ కొమ్మను ముట్టుకో గానే దీని ఆకులన్నీ లటుక్కున ముడుచుకుంటే మీ ఇంట్లో దోసం ఉనట్టు... సాంతిసెయ్యాల... వెయ్యి రూపాయలవుద్ది'' అన్నాడు.

ఆ రోజు నేను ముట్టుకోగానే ఆ కొమ్మ ఆకు లన్నీ ముడుచుకోవటంతో భయపడి వెయ్యి రూపాయలు ఆయనకిచ్చాను. ఆ తర్వాత మీ అన్నయ్య పెద్దయ్యాక "అవి అత్తిపత్తి ఆకులు నాన్నా ఎవరు ముట్టుకున్నా అట్టాగే ముడుచుకుం టాయి'' అని చెప్పటంతో షాకయ్యాను. నువ్వు పడ్డది ఇంతకన్నా పెద్దమోసం కాదురా! అర్ధ మైందా. నువ్వు లెటర్లో రాసినట్లు పట్నం వచ్చేయ టానికి పెయత్నం సెయ్యమాకు.

"మరో ఇసయ్యం... మనం టౌను వచ్చేసి కాపురం ఎట్టాక మన పెద్దోడు సీర్లయాపారంలో 10 లచ్చలు ఎట్టాడు. ఏమైంది?... ఏమైందీ అంట...! ఆ సేర్లకాయితాలు ఇప్పుడు తూకానిక మ్మితే 12 రూపాయలొచ్చింది మొన్న! దీన్ని 'మోసం' అంటారు.

మరి మన సిన్నోడు అదేదో సదువుతానని డొనే షన్లు కట్టి ఆరు లచ్చలు తగలేశాడు. తీరా సదువు పూర్తయ్యాక..."ఇప్పుడు ఈ సదువుకి ఇలువ లేదు నాన్నా. 'టెండు' మారిపోయింది' అన్నాడు. ఇద్గిదీ 'మహామోసం' అంటే...! పదహారణాల మోసం! నేతిబీరకాయలో నెయ్యి లేనంత మోసం!!

ఇదో బుల్లోడా... ఆడ ఇలాంటి అమాయకపు మోసాలు ఎన్ని జరిగినా...వాతావరణం సానా మంచిగా ఉంటాది. పురాతన శివాలయం దానికెదు రుగా పెద్ద మర్రిచెట్టు. బొడ్డోరిదిబ్బ దాటేస్తే రామా లయం విష్ణాలయం ఎదురెదురుగా ఆ పక్కన జంజం వెంకన్నగారి హోటల్... సూడముచ్చటగా ఉంటాది. ఆడమడుసులు కూడా సానా మంచోరు. గొడవలు, కొట్టుకోడాలు, నరుక్కోవడాలు అసలుం డవు. పెజలందరూ అమాయకంగానే ఉంటారు. సుట్టుపక్కల కూడా దేవుడుగుల్లు...భక్తిసానా ఎక్కువ ఆ సైడు. ఇంకా ఆడ మాన్ని అబ్బాయిదొ రగారు.

సుంద్రుకిట్టారావు చౌదరి గారు, నిడదోలు ఈర్రాజుగారు. వెయిల్లు సత్యంగారు లాంటి పెద్ద లుండాలి. ఆల్లు తీర్పు సెప్తే... సుప్రీంకోర్టు సేతులు కట్టుకుంటాది. ఆ నీ మనసుకు, ఆరోగ్యానికి ఆడనే బాగుంటాదని నాకు తెలుసుండే నిన్ను ఆ ఊరు సెలట్టు సేసుకోమన్నాను.

పెపంచగానం బాగా అబ్బాలంటే పల్లెటూరి నుండే జీవితం పారంభం కావాలిరా అబ్బాయి...ఇద్గిదిగో సుందరకేశులూ పెపంచంలో కెల్లా ఆసియా, ఆసియాలో కెల్లా బారతదేసం, ఈ బారతదేసంలో కెల్లా ఆంధ్రపదేసు...ఈ ఆంధ్రపదే సులో కెల్లా తూర్పుగోదావరి జిల్లా, ఈ తూర్పుగో దావరి జిల్లాలోకెల్లా రాయారం మండలం, ఈ రాయారం మండలంలోకెల్లా మన పూర్వీకుల ఊరు 'సెల్లూరు' సానా మంచిదని నా అభి ప్రాయం.

మరోమాట మీరిద్దరూ తెలుసుకుంటే ఈ మీసాల పిల్లే కాదు. ఏ మోసాల పిల్లయినా పారిపో తుంది... అట్టా జీవించండి.

కింద నేనో కొటేసను రాత్తున్నాను... పెద్దచ్చరా లతో అందంగా ఫ్రేము కట్టించి గోడకు తగిలించి రోజూ సదువుకోండి. ముందుకెల్లగలరు.. కోడలు పిల్ల జాగత్త. ఉంటా మరి...మీ నాన్న సుబ్బారావు.


"ముందు 'మోసగింపబడడానికి' అలవాటు పడు. తర్వాత 'మోసాన్ని జయించు' - నువ్వు మాత్రం 'మోసం చేయకు'''

సుళ్లు తిరుగుతున్న పాత విషయాల నుండి సుందరకేశవులు, స్వరూపరాణిల దృష్టి ఈ రోజు ఉదయమే అందంగా ఫ్రేము కట్టించబడి, గోడకు తగిలించిన కొటేషన్ మీదే ఉంది.

"పోతురాజు, పెంటయ్య, గంటయ్య వస్తే...'' అడిగింది స్వరూపరాణి.

"మోసాలపిల్లి పారిపోయింది అని చెప్పాం'' చెప్పాడు సుందరకేశవులు.

★



## గెలుపు మంత్రం

జీవితంలో ముందుకి వెళ్లాలంటే కొన్నిం టిని అంతగా పట్టించుకోకూడదు. 'మనకి ఎదురైన అపజయాల్ని విజయానికి మెట్లుగా భావిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు. నా తల్లికీ నాకు మధ్య ఎలాంటి అభిప్రాయభేదాలు లేవు. ఇంతకుముందుతో పోలిస్తే ఇప్పుడు జనరేషన్ బాగా మారిపోయింది. అయితే తల్లిదండ్రుల పాత్ర ఇప్పుడు పరిమితంగానే ఉంటుంది. కొత్తదనానికి తగ్గట్టుగా నేను మంచి సినిమాల్లో నటిస్తున్నాను. ఇండస్ట్రీ గురించి అవగాహన ఉన్న నా తల్లి ఇందుకు తగ్గట్టుగా నాకు మార్గదర్శకత్వం వహి స్తోంది' అంటోంది ఈషా డియోల్. ఆమె చెప్పిందే నిజమే అన్పిస్తోంది కదూ!

